NATIONAL
DAIRY
DEVELOPMENT
BOARD

# పశువుల్లో అనారోగ్యాన్ని తగ్గించేందుకు వాడే ఆయర్వేద పశు వైద్య మిశ్రమాలు













INSTITUTE OF TRANSDISCIPLINARY HEALTH SCIENCES & TECHNOLOGY

# పొదుగు వాపు వ్యాధి


కలబంద




పసుపు


నిమ్మకాయ


కరివేపాకు


బెల్లం


సున్నం

**కావలిసిన పదార్ధములు :**

(ఏ) కలబంద-250గ్రా, (బి) పసుపు-50గ్రా, (సి) సున్నం-15గ్రా,
(డి) నిమ్మకాయలు-2, (ఇ) బెల్లం-100 గ్రా

**తయారుచేయు విధానము :**

ఈ పదార్ధములను (ఏ - సి మాత్రం) వేసి, కలిపి, ఎర్రటి పాకం/ పేస్టు తయారు చేసుకోవాలి
రెండు నిమ్మకాయలను బద్దలుగా కోసి ఉంచాలి

**వాడు విధానం :**

(i) చేతినిండుగా పేస్టు తీసుకోని దానికి 150 - 200 మీ.లీ. నీరు కలపాలి

(ii) పరిశుభ్రమైన నీటితో పొదుగును బాగా రుద్ది కడగాలి. ఈ మిశ్రమాన్ని పొదుగంతా పూర్తిగా రాయాలి

(iii) ఇలా రోజుకి 10 సార్లు చొప్పున 5 రోజులు రాయాలి

(iv) రెండు నిమ్మకాయలను బద్దలుగా కోసి నోటి దవడలో ఉంచాలి. ఈ విధంగా రోజుకి రెండు సార్లు చొప్పున మూడు రోజులు పెట్టాలి.

**గమనిక :**

పాలలో రక్తం కనపడినపుడు కరివేపాకు,బెల్లం నూరి పేస్టుగా చేయాలి. ఈ పేస్టుని రోజుకి రెండుసార్లు తినిపించాలి

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# చన్నురంధ్రంలో అవరోధం



అప్పుడే తుంచిన,
శుభ్రం చేసిన వేప ఆకు ఈనె





పసుపు

వెన్న



లేదా



నెయ్యి

**కావలిసిన పదార్ధములు :**

అప్పుడే తుంచిన, శుభ్రం చేసిన వేప ఆకు ఈనె, పసుపు, వెన్న లేదా నెయ్యి

**తయారుచేయు విధానము :**

చన్ను పొడుగును బట్టి ఈనె పొడుగును కత్తిరించుకోవాలి

వెన్న పసుపు కలిపిన మిశ్రమాన్ని వేప ఆకు ఈనె కు బాగా పట్టించాలి.

**వాడు విధానం :**

వెన్న పసుపు కలిపిన మిశ్రమాన్ని వేప ఆకు ఈనె కు బాగా పట్టించాలి.

వేపాకు ఈనెను మూసుకుపోయిన చన్ను రంధ్రంలోనికి మెల్లగా దూర్చాలి.

పాలు పితికిన ప్రతిసారి తాజా ఈనెను చన్ను రంధ్రంలోనికి ప్రవేశపెట్టాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# పొదుగుకు నీరు దిగుట



నువ్వులనూనె/
మంచినూనె





పసుపు



వెల్లుల్లి

**కావలిసిన పదార్ధములు :**

నువ్వులనూనె, పసుపు చేతినిండా, వెల్లుల్లి 2రెబ్బలు

**తయారుచేయు విధానము :**

(i) నూనెను వేడిచేసి దానిలో పసుపు మరియు తురిమిన వెల్లుల్లిని కలపాలి

(ii) బాగా కలుపుతూ వేడి చేయాలి. మరగపెట్ట కూడదు.

(iii) తర్వాత చల్లారనివ్వాలి.

**వాడు విధానం :**

(i) నీరు దిగి వాపు కనబడిన ప్రాంతం మీద మొత్తం పొదుగు మీద బలంగా ఈ మిశ్రమాన్ని వలయాకారంలోరాయాలి.

(ii) రోజుకి 4 సార్లు చొప్పున 3 రోజులు రాయాలి

**గమనిక :**

ఈ మందు రాసేముందు అది పొదుగువాపు కాదని నిర్ధారించుకోవాలి

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# మాయ పడకుండా ఉండుట.



ముల్లంగి



బెండ కాయ





బెల్లం



ఉప్పు

**కావలిసిన పదార్ధములు :**

తెల్ల ముల్లంగి -1, బెండ కాయ 1.5 కిలోలు., బెల్లం, ఉప్పు

**తయారుచేయు విధానము :**

బెండ కాయని రెండు ముక్కలుగా చేయవలెను.

**వాడు విధానం :**

(i) ఈనిన తరువాత 2 గంటల లోపల ఒక ముల్లంగి దుంపను తినిపించాలి.

(ii) ఈనిన 8 గంటల తర్వాత కూడా మాయ పడకుండా అలానే వుంటే 1.5 కిలోల బెండ కాయల్ని , బెల్లం మరియు ఉప్పుతో కలిపి తినిపించాలి.

(iii) ఈనిన 12 గంటల తర్వాత కూడా మాయ పడకుండా అలానే వుంటే వేలాడే మాయమొదలు వద్ద దారంతో కట్టి ఒక ముడి వేసి దానికి 2 అంగుళాలు దూరంగా కత్తిరించ వలెను. కట్టు లోపలకి వెళ్ళవిధంగా జాగ్రత్త వహించాలి.

(iv) అంటిపెట్టు కున్న మాయను చేతితో తీసివేయడానికి ప్రయత్నించవద్దు.

(v) నాలుగు వారాల పాటు వారానికి ఒక్కసారి ఒక పెద్ద ముల్లంగి దుంపను తినిపించాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# తిరగ పొర్లుట



ముల్లంగి





కలబంద



నల్లేరు



మునగ



బెల్లం



కరివేపాకు



ఉప్పు



పసుపు

**వాడు విధానం :**

(i) ఎదకు వచ్చిన మొదటి లేదా రెండవ రోజు చికిత్సను ప్రారంభించాలి

(ii) ఆయా పదార్థములను తాజాగా రోజుకి ఒక్కసారి ఈ క్రింద సూచించిన క్రమంలో బెల్లము, ఉప్పుతో కలిపి నోటి ద్వారా పెట్టాలి. :

(ఏ) తెల్ల ముల్లంగి రోజుకి ఒక్కటి చొప్పున 5 రోజులు.

(బి) రోజుకు ఒక కలబంద ఆకు చొప్పున 4 రోజులు

(సి) రోజుకి 4 గుప్పిళ్ల చొప్పున మునగ ఆకు 4 రోజులు

(డి) రోజుకి 4 గుప్పిళ్ల చొప్పున నల్లేరు 4 రోజులు

(ఇ) రోజుకి 4 గుప్పిళ్ల చొప్పున కరివేపాకు + పసుపు మిశ్రమం 4 రోజులు

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# మెయ్య కు చికిత్స



కలబంద





పసుపు



అత్తిపత్తి ఆకు

**కావలిసిన పదార్థములు :**

కలబందగుజ్జు- 1ఆకు చొప్పున, పసుపు-1 స్పూను, అత్తిపత్తి ఆకు-2 చారెళ్ళు

**తయారుచేయు విధానము :**

(i) కలబంద ' మట్టను చీల్చి, గుజ్జును సేకరించాలి

(ii) నాలుగైదు సార్లు బాగా కడగాలి

(iii) వేరే గిన్నెలో వేసి, 1 లీటరు నీళ్ల కలిపి, మిక్సీలో వేసి ఆడించాలి. తరువాత 1 స్పూను పసుపు కలిపి వేడి చేయాలి. అర లీటరు అయ్యేవరకు మరిగించాలి

(iv) అత్తిపత్తి ఆకు పేస్టులా చేసుకోవాలి

**వాడు విధానం :**

మెయ్యను శుభ్ర పరచవలెను.

ఆ మిశ్రమాన్ని వడపోసి మెయ్య వచ్చినప్పడు దాని మీద పిచికారి చెయ్యాలి రాసిన కలబందమిశ్రమం పూర్తిగా ఆరిపోయిన తరువాతనే అత్తిపత్తి ఆకు పేస్ట్ ను రాయాలి.

ఈ ప్రక్రియను పరిస్థితి మెరుగయ్యే వరకు కొనసాగించాలి.

వీడియోను యూ టూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# గాలికుంటు వ్యాధి/నోటి పుండ్లకు చికిత్స




జీలకర్ర


మిరియాలు


వెల్లుల్లి


బెల్లం


పసుపు


మెంతులు


కొబ్బరి

**కావలిసిన పదార్ధములు :**

జీలకర్ర-10 గ్రా, మెంతులు-10 గ్రా, మిరియాలు-10 గ్రా, పసుపు-10 గ్రా, వెల్లుల్లి-4 రెబ్బలు, కొబ్బరి కాయ-1, బెల్లం-120 గ్రా

**తయారుచేయు విధానము :**

జీలకర్ర, మెంతులు, మిరియాల గింజలను నీటిలో 20 - 30 నిముషాలు నానబెట్టాలి.

అన్నింటిని నూరి పేస్టుగా తయారు చెయ్యాలి

ఈ పేస్టుకి కొబ్బరి తురుముని కలపాలి

ప్రతిసారి ఈ మిశ్రమాన్ని తాజాగా తయారు చేసుకోవాలి.

**వాడు విధానం :**

ఈ పేస్టుని నోటిలోను, నాలిక మీద అంగిటిలోను బాగా రాయాలి

రోజుకి మూడు సార్లు చొప్పున 3 - 5 రోజులు ఈ పూత మందును వాడాలి.

వీడియోను యూ టూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# గాలికుంటు వ్యాధి/కాలి పుండ్లకు చికిత్స



మూర్గొండ ఆకులు





వేప ఆకులు



వెల్లుల్లి



పసుపు





లేదా

కొబ్బరి నూనె నువ్వుల నూనె



గోరింటాకు



తులసి ఆకులు



సీతాఫలం.

## కావలిసిన పదార్ధములు :

మూర్గొండ ఆకులు - చారెడు, వెల్లుల్లి-10 రెబ్బలు, వేప ఆకులు- చారెడు, కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనె-200 మి.లీ, పసుపు-20 గ్రా, రింటాకు- చారెడు, తులసి ఆకులు- చారెడు

## తయారుచేయు విధానము :

(i) దినుసులు అన్నింటిని బాగా రుబ్బాలి

(ii) ఈ మిశ్రమానికి 250 మి.లీ ల కొబ్బరి లేదా నువ్వులనూనె కలిపి మరిగించి చల్లార్చాలి.

## వాడు విధానం :

(i) పుండ్లను శుభ్రంగా కడగాలి. పుండ్లపై మందును రాయాలి. శుభ్రమైన గాజుగుడ్డతో కట్టు కట్ట వచ్చు.

(ii) ఒకవేళ పుండ్లలో పురుగులు ఉంటే మొదటి రోజు కొబ్బరినూనెలో కర్పూరం కలిపి రాస్తే లేదా సీతాఫలం గుజ్జును రాస్తే పురుగులు పోతాయి. తరువాత పై మిశ్రమాన్ని యదావిధిగా పుండ్లపై రాయాలి.

వీడియోను యూ టూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి


# జ్వరము


ధనియాలు


వెల్లుల్లి


వస ఆకులు


మిరియాలు




జీలకర్ర


పసుపు


నేలవేము ఆకు


తమలపాకులు


తులసి


ఉల్లి


వేప ఆకులు


సబ్జా


బెల్లం

**కావలిసిన పదార్థములు :**

వెల్లుల్లి: 2 రెబ్బలు, ధనియాలు-10 గ్రా, జీలకర్ర-10 గ్రా, తులసి: ఒక గుప్పెడు, బిర్యానీ ఆకులు-10 గ్రా, మిరియాలు-10 గ్రా, తమలపాకులు-5, ఉల్లి:2, పసుపు-10 గ్రా, నేలవేము ఆకుల పొడి: 20 గ్రా, సబ్జా ఆకులు చారెడు, వేప ఆకులు చారెడు, బెల్లం - 100 గ్రా

**తయారుచేయు విధానము :**

(i)జీలకర్ర, మిరియాలు, ధనియాలను 15 నిమిషాలు నీటిలో నానబెట్టాలి
(ii) అన్ని పదార్థాలను మిక్సీలో వేసి ఆడించాలి. ఆ మిశ్ర మం పేస్టుగా తయారవుతుంది

**వాడు విధానం :**

చిన్న మోతాదు లో ప్రొద్దున , సాయంత్రం తినిపించాలి

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# పారుడు వ్యాధి


మెంతులు




మిరియాలు


ఉల్లి


గసగసాలు


జీలకర్ర


పసుపు


వెల్లుల్లి


కరివేపాకు


బెల్లం


ఇంగువ

**కావలిసిన పదార్ధములు :**

మెంతులు-10 గ్రా, ఉల్లి-1, వెల్లుల్లి-1రెబ్బ, జీలకర్ర-10 గ్రా, పసుపు-10 గ్రా, కరివేపాకు- చారెడు, గసగసాలు-5 గ్రా, మిరియాలు-10 గ్రా, బెల్లం-100 గ్రా, ఇంగువ-5 గ్రా

**తయారుచేయు విధానము :**

(i) జీలకర్ర, మెంతులు, గసగసాలు, ఇంగువ,మిరియాలు, పసుపును ముందుగా తీసుకుని వేయించాలి. (ii)తరువాత వాటిని నూరాలి.
(iii) ఆ పేస్టును ఉల్లి, వెల్లుల్లి, కరివేపాకు, బెల్లంను కలిపి మరలా మెత్తగా నూరాలి

**వాడు విధానం :**

(i) ఆ పేస్టును ఉండలుగా చేయాలి

(ii) ఈ మిశ్రమాన్ని పశువు దవడలో ఉంచాలి. ఈ మందును రోజుకి ఒకసారి చొప్పున 1-3 రోజులు పెట్టాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# కడుపు ఉబ్బరం / అజీర్ణం



ఉల్లి



మిరియాలు



వెల్లుల్లి



తమలపాకులు





జీలకర్ర



అల్లం



ఎండు మిరపకాయలు



పసుపు



బెల్లము



ఉప్పు

**కావలిసిన పదార్ధములు :**

ఉల్లి-100 గ్రా, వెల్లుల్లి-10 గ్రా, ఎండు మిరపకాయలు-2, జీలకర్ర-10 గ్రా, పసుపు-10 గ్రా, బెల్లము-100 గ్రా, మిరియాలు-10 గ్రా, తమలపాకులు-10, అల్లం-100 గ్రా

**తయారుచేయు విధానము :**

(i) ముందుగా నల్ల మిరియాలు, జీలకర్రను ఒక గంట సేపు నీటిలో నానబెట్టాలి. మిరియాలు, జీలకర్ర, పసుపు, మిరపకాయలను మిక్సీలో వేసి ఆడించాలి.

(ii) తరువాత మిగిలిన పదార్థాలను కలిపి మిక్సీలో ఆడించి పాకం తయారు చేసుకోవాలి. ఆ పేస్టుకు 100గ్రా., బెల్లం కలిపి ఉండలుగా చేయాలి.

**వాడు విధానం :**

(i) ఆ ఉండలమీద ఉప్పును అద్ది, పశువు నాలుక మీద రాయాలి.

(ii) రోజుకి ఒక పర్యాయం చొప్పున 3 రోజులు వాడాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# నట్టల నివారణ


ఉల్లి




నల్ల మిరియాలు


వెల్లుల్లి


పసుపు



ఆవాలు


వేప ఆకులు


జీలకర్ర


బెల్లము


అరటి దవ్వ.


తుమ్మి ఆకులు


కాకర కాయ

### కావలిసిన పదార్థములు :

ఉల్లి-1, వెల్లుల్లి-5 రెబ్బలు, ఆవాలు – 10 గ్రా., వేప ఆకులు- చారెడు, జీలకర్ర-10 గ్రా, కాకర కాయ – 50 గ్రా., పసుపు-5 గ్రా, మిరియాలు-5 గ్రా, అరటి దవ్వ – 100 గ్రా., తుమ్మి ఆకులు – 1 గుప్పెడు., బెల్లము-100 గ్రా

### తయారుచేయు విధానము :

30 నిముషాల పాటు మిరియాలు,జీలకర్ర,ఆవాలు నీటిలో నాన పెట్టవలెను. మిగిలిన పదార్థాలలో కలిపి దీనిని ఒక మిశ్రమం వలే తయారు చేయవలెను.

### వాడు విధానం :

ఆ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలు గా చేయవలెను.

ఈ పదార్థాన్ని ఉప్పుతో కలిపి రోజుకి ఒకసారి చొప్పున 3 రోజుల పాటు తినిపించ వలెను.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# జోరీగలు/బాహ్య పరాన్నజీవులు



వెల్లుల్లి





పసుపు



వేప ఆకు



పులికంప



వస



వేప పండ్లు



తులసి

**కావలిసిన పదార్థములు :**

వెల్లుల్లి - 10 రెబ్బలు, వేప ఆకు - చారెడు, వేప పండ్లు - చారెడు, వస/వడజ - 10 గ్రా, పసుపు - 20గ్రా, పులికంప ఆకులు - చారెడు, తులసి ఒక గుప్పెడు

**తయారుచేయు విధానము :**

(i)అన్నింటిని మిక్సీలోవేసి ఆడించాలి. (ii)ఒక లీటరు పరిశుభ్రమైన నీటిని కలపాలి. (iii)పరిశుభ్రమైన గుడ్డతో గాని ఫిల్టరుతో గాని వడపోయాలి. (iv)స్ప్రేయర్లతో అనిసంధానించబడిన సీసాలో ఈ మిశ్రమాన్ని నింపాలి

**వాడు విధానం :**

(i) పశువు శరీరమంతా ఈ మందు పిచికారీ చెయ్యాలి (ii) పశువుల శాలలో, పగుళ్లలోనూ, మూలలలోను కూడా పిచికారీ చెయ్యాలి. (iii) ఈ ద్రావకంలో ముంచిన గుడ్డతో కూడా పశువు శరీరం పై రాయవచ్చును. (iv) బాహ్యపరాన్న జీవులు నశించు వరకు వారానికి ఒకసారి ఈ మందుని పిచికారీ చేయాలి (v)రోజులో ఎండ కాసే సమయంలో మాత్రమే ఈ విధానాన్ని పాటించవలెను.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్ని స్కాన్ చెయ్యండి

# అమ్మవారి పొక్కులు/పురిపిడి కాయలు/పగుళ్ళు



వెల్లుల్లి





వెన్న



పసుపు



వేప ఆకులు



జీలకర్ర



సబ్జా ఆకులు

**కావలిసిన పదార్ధములు :**

వెల్లుల్లి-5 రెబ్బలు, పసుపు-10 గ్రా, జీలకర్ర-15 గ్రా, సబ్జా ఆకులు- చారెడు, వేప ఆకులు- చారెడు, వెన్న-50 గ్రా

**తయారుచేయు విధానము :**

జీలకర్ర గింజలను 15 నిముషములు నీటిలో నానబెట్టాలి
పదార్ధాలుఅన్నింటిని కలిపి పాకం/పేస్టు చెయ్యాలి
దానికి వెన్నను చేర్చి బాగా కలపాలి

**వాడు విధానం :**

సంబంధిత భాగం పై వీలైనన్ని పర్యాయములు తగ్గే వరకు రాయాలి

చర్మపు ఉపరితలాన్ని పొడిగా చేసి మాత్రమే మందును రాయాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR
కోడ్ని స్కాన్ చెయ్యండి



**National Dairy Development Board, Anand**
Phone: 02692-260148, 260149 • Fax: 02692-260157
Website: www.nddb.coop

*facebook.com/NationalDairyDevelopmentBoard*